


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

14 శనివారం నవంబర్ 2026 పేజీలు: 3

దళిత బంధం అక్రమాలపై సమాధానం చెప్పాకే విమర్శించాలి

- **రైతుల పేరుతో రాజకీయ పబ్బం వద్దు**
- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



కోదాడ, నవంబర్ 13, సత్యనిష్ఠ: కోదాడలో దళిత బంధు అమలులో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ముందు ప్రజలకు సమాధానం చెప్పాలని, ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను డిమాండ్ చేశారు, రైతుల కష్టాలపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవద్దని, దళిత బంధులో అర్హుల ఎంపికలో రాజకీయ జోక్యం, అన్యాయంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

గరిడేపల్లిలో గాడి తప్పుతున్న గ్రామ పాలన

- **పారిశుద్ధ్యం అధ్వానం**
- **వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం**
- **విధులకు సక్రమంగా హాజరుకాని కార్యదర్శులపై ప్రజల అసంతృప్తి**



సత్యనిష్ఠ-గరిడేపల్లి

గరిడేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచులు ప్రజా సమస్యల పరిష్కారంపై చొరవ చూపడం లేదని, గ్రామపంచాయతీ కార్యదర్శులు సైతం విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామస్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. కొన్ని వీధుల్లో పగటిపూట కూడా దీపాలు వెలుగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో రాత్రివేళల్లోనూ వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మురుగుకాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పంచాయతీ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందనే విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని, వీధి దీపాలు, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి గరిడేపల్లి మండలంలోని గ్రామపంచాయతీల పనితీరును పరిశీలించి ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయ స్థాయిలో జనయేత్రీ ఫౌండేషన్‌కు గుర్తింపు

అఖిల భారత ఎన్జీవో సంస్థ సేవా పురస్కారానికి ఎంపిక

తెలంగాణ నుంచి సేవా రంగంలో మరో గుర్తింపు



నల్గొండ, నవంబర్ 14, సత్యనిష్ఠ: సమాజ సేవే లక్ష్యంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనయేత్రీ ఫౌండేషన్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది, అఖిల భారత ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కేబీఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అందించే సేవా పురస్కారానికి జనయేత్రీ ఫౌండేషన్ ఎంపికైంది, ఈ విషయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు, సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో జనయేత్రీ ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది, నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి లక్ష్యాలతో ఫౌండేషన్ పనిచేస్తోంది, స్వచ్ఛంద సేవా రంగంలో జనయేత్రీ ఫౌండేషన్ చేస్తున్న కృషిని గుర్తించిన అఖిల భారత ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ కోడవటికంటి బాలరాజు ఆధ్వర్యంలో, కేబీఆర్ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో ఈ పురస్కారానికి జనయేత్రీ ఫౌండేషన్ ఎంపికైంది, ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు గుంటూరులోని ఏ.సి. కాలేజీలో నిర్వహించనున్న 8వ సమాజ సేవకుల ఆత్మీయ సమ్మేళనంలో ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం జరగనుంది, ఈ సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ సేవా రంగంలో తమ ఫౌండేషన్ చేస్తున్న కృషిని గుర్తించి జాతీయ స్థాయిలో సేవా పురస్కారానికి ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గౌరవం తమ ఒక్కరికే పరిమితం కాదని, జనయేత్రీ ఫౌండేషన్‌తో కలిసి నడుస్తూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామని, ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో సమాజంలోని నిరుపేదలకు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు, ఫౌండేషన్ ప్రతినిధులకు పలువురు అభినందనలు తెలిపారు.

తక్షణమే నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి



- **దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో....**
- **సబ్ కలెక్టర్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కు వినతిపత్రం అందజేత..**
- **మిర్యాలగూడ బంద్ చేయడానికి వెనుకాడ బోం...**

సత్యనిష్ఠ,మిర్యాలగూడ, నవంబర్ 13: ఈరోజు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కు పూర్వ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైదసత్యం మరియు ఆయన కుమారులపై కులదూషణ చేస్తూ తల పగలగొట్టిన జాత్యహంకార అమానుషదాడి లోని దోషులైన షరాబు జగదీష్ మరియు అతని అనుచరుల పైతక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని, అరెస్టు చేసి, రిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించడం జరిగింది.

అనంతరందళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ "దోషులపై ఎటువంటి జాప్యం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకొనిఅరెస్టు చేసి రిమాండ్ కి పంపించాలనిలేకుంటే దళిత సంఘాలన్నీ కలిసి రాస్తారోకోలు, మిర్యాలగూడ బంద్ కూడా ప్రకటించేందుకు వెనకాడబోమని" తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఎం.సి.పి.ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, టీ.ఎం.హెచ్.డి రాష్ట్ర అధ్యక్షుడు మొండి కత్తి లింగయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మచ్చ ఏడుకొండలు,ఎం.ఐ.ఎం జిల్లా కార్యదర్శి ఫరూక్, నాయకులు మడుపు శ్రీనివాస్, వంగూరి రవి, పరంగి శ్యాం ఉబపల్లి రాజ్ కుమార్ , దైద శ్రీనివాస్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు అహ్మద్ ఖాన్, చిలుముల కొండల్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి పోలేపాక సురేందర్, ఎం.సి.పి.ఐ (యు) నాయకులు పోతుగంటి కాశి, బీఎస్పీ నాయకులు పుట్టల దినేష్, బీసీ సంఘం వెంకన్న, వి జానయ్య ఎంపీపీ, కుల వివక్ష పోరాట సమితి కె.మల్లయ్య, కే. హరీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు అఖిల్, సతీష్ ,మహేష్ ,సందీప్, డి.శివకుమార్, కే.సైదులు, సాయినాథ్, కే మణికంఠ, ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్యకు పట్టిష్ట పునాది

- ఈసీసీఈ తరగతి గది



సత్యనిష్ఠ :,తిరుమలగిరి (సాగర్): తిరుమలగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో సమగ్ర శిక్ష నల్గొండ ఆధ్వర్యంలో ఈసీసీఈ (నిదిదిని) ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని స్థానిక సర్పంచ్ వగడాల పున్నమ్మ సైదులు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నారులకు బాల్యదశ నుంచే నాణ్యమైన విద్య అందించడం ఎంతో ముఖ్యమని, ప్రీ ప్రైమరీ విద్య ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటల ద్వారా విద్యాబోధన అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రత్యేక తరగతి గదుల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ప్రాథమిక విద్య మరింత సులభంగా, ఆసక్తికరంగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

కోదాడ నియోజకవర్గంలో మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ.

అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, నవంబర్ 13 (సత్యన్నిష్ఠ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్లను కోదాడ నియోజక వర్గ పరిధి లోని అర్హులైన లబ్ధిదారు లకు కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి నలమాద పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణం లోని ఆర్ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజక వర్గం లోని ఆరు మండలాలు, కోదాడ పట్టణ పరిధికి చెందిన నూతన పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పింఛన్లను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో చేయూత పింఛన్లను అందిస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు తదితర వర్గాలకు పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. కోదాడ నియోజక వర్గంలో ఇప్పటికే 37,120 మంది లబ్ధిదారులు ప్రతి నెలా పింఛన్లు పొందు తుండగా, సెప్టెంబర్ 2026 నుంచి కొత్తగా మరో 4,674 మందికి పింఛన్లు మంజూరు ఆయ్యాయని తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లతో మరింత మంది అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర నుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతన పింఛన్ లబ్ధిదారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ముఖ్య మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో రైతులకు తీరని ద్రోహం

- **12 ఏళ్లలో 5 లక్షలకు పైగా రైతులు, వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు**
- **ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్**



నల్లగొండ, నవంబర్ 13, సత్యనిష్ఠ: నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరిగే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు, విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు, స్వామినాథన్ కమిషన్ మేరకు ఎంఎస్పీ హామీలను మోడీ ప్రభుత్వం విస్మరించిందని, పెట్టుబడులు పెరిగి, గిట్టుబాటు ధర లేక 12 ఏళ్లలో 5 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, బీమా కంపెనీలు 2017 నుండి 2023 మధ్య రూ.60 వేల కోట్లకు పైగా లాభాలు పొందాయని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, లేబర్ కోడ్స్, ఉపాధి హామీ నిర్వీర్యం రైతులకు నష్టం చేస్తున్నాయని, 2 వేల మంది ప్రతినిధులు, 1.58 కోట్ల సభ్యుల ప్రాతినిధ్యంతో మహాసభ జరుగుతుందని, నవంబర్ 16న రాకేష్ తికాయత్, రావుల వెంకయ్య, పురుషోత్తం శర్మ, శంకర్ ఘోష్ హాజరవుతారని, నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన, డిసెంబర్ 1 నుండి 3 వరకు కార్మికుల ఢిల్లీ మార్చ్ ఉంటుందని అన్నారని, పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కరువు బాధిత రైతులకు ఆహార పంటలకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని, కేంద్రం నుండి రూ.50 వేల కోట్లు సాధించాలని, రైతు భరోసా బకాయిలు, ఎకరాకు రూ.12 వేలు వెంటనే ఇవ్వాలని, 30 శాతం కౌలు రైతులకు ఇందిరమ్మ భరోసా ఇవ్వాలని, 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినా సాయం లేదని అన్నారని, తీగల సాగర్ మాట్లాడుతూ 22ఏ నిషేధిత జాబితా నుండి అర్హులైన రైతుల భూములు తొలగించాలని, 10 లక్షల ఎకరాల అటవీ భూములు సాగు చేస్తున్న పేదలకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని, ఎకరాకు రూ.30 వేల నుండి రూ.60 వేల వరకు పరిహారం, ఉపాధి హామీ నిధులు పెంచాలని, 85కి పైగా కొత్త పాటలు, 15న రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు ఉంటుందని అన్నారని, జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ నల్లగొండలో మహాసభ జరగడం గౌరవమని, 2 లక్షల 10 వేల రైతు కుటుంబాలను కలిశామని, అగ్రి షోలో 200 స్టాళ్లు ఏర్పాటు చేశామని అన్నారు.

గిరిజన గ్రామాల్లో రోడ్డు, తాగునీరు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సత్య :తిరుమలగిరి సాగర్

గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండలంలో తాండాల్లో ఆయన పర్యటించి రంగుండ్ల సేవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి డొక్కలబాయి తండా, రంగుండ్ల తండాలో పెద్దూర్ తెగల ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గ్రామస్తులు తమ సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించాలని, గిరిజన విద్యార్థుల కోసం 5 వేల మంది విద్యార్థులకు వసతి కల్పించేలా గిరిజన హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అలాగే గ్రామానికి 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషన్ సభ్యులు సంబంధిత డీఈని వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ (అటవీ హక్కుల గుర్తింపు) కింద అర్హులైన గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని, ఇప్పటివరకు పట్టాలు అందని వారి వివరాలను సేకరించి విచారణ జరిపి త్వరగా పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మోటార్ నడపడంలో అందే అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాతోతు హుస్సేన్ నాయక్ స్పష్టం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డైరెక్టర్ కస్యారెడ్డి, డిడిఓ కమలాకర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పి. శేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాహుల్, అధికారులు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

- **నిర్మాణ పనుల్లో నాణ్యత తప్పనిసరి**
- **ఎమ్మెల్యే బాలు నాయక్**

కొండమల్లేపల్లి, నవంబర్ 13, సత్య నిష్ఠ: కొండమల్లేపల్లి మండలంలోని కోలుముతల్ పహాడ్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 200 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం సాయంత్రం పరిశీలించారు, ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత కాంట్రాక్టర్ ను, నిర్మాణ సిబ్బందిని అడిగి



తెలుసుకున్నారు, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు స్పష్టం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన విద్యా వసతులు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం విద్యా రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు కాసార్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రాకపోకలకు సౌకర్యంగా గ్రావెల్ రోడ్డు : ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ 13 నవంబర్ (సత్యనిష్ఠ): దేవరకొండ పట్టణంలోని (పోలీస్ స్టేషన్ పరిధిలో) R&B అతిథి గృహం నుంచి కీల్లా గుట్ట వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ భూములకు రాకపోకలు సులభతరం కానున్నాయని, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు తీసుకెళ్లేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రైతులు ఎదురుకొనే రాకపోకల ఇబ్బందులు తగ్గి, వ్యవసాయ పనులకు మరింత సౌకర్యం కలుగుతుందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంభంధిత అధికారులు, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, చిలువేరు కాశినాథ్, అల్లంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రయీజ్, మండల అధ్యక్షులు మరుపాకల సురేష్ గౌడ్, దూదిపాలా వేణుధర్ రెడ్డి, వడ్త్యా దేవేందర్ నాయక్, స్థానిక కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మండలంలో పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- **పత్తి, బత్తాయి, మిరప పంటల్లో చీడపీడల నివారణకు సూచనలు**
- **డా. అనిల్ కుమార్ బృందం**

తిరుమలగిరి, నవంబర్ 14, సత్య నిష్ఠ: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపసాగర్ శాస్త్రవేత్తలు శుక్రవారం తిరుమలగిరి మండలంలోని తిరుమలగిరి, శ్రీరాంపురం, సబవత్ తండా గ్రామాల్లో వివిధ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపసాగర్ ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డా. అనిల్ కుమార్, సీనియర్ శాస్త్రవేత్త డా. వి. శ్రీధర్, డా. నళిని మరియు ఉద్యానశాఖ అధికారి మురళీ,



వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్, సమీర్, ఉద్యాన విస్తరణ అధికారి జనార్దన్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు, పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు వ్యవసాయ శాఖ / విశ్వవిద్యాలయం సిఫారసుల మేరకు ఫిప్రోనిల్ 2 మి.లీ. / లీటరు నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని, కాయ తొలుచు పురుగుకు ఇమామెక్టిన్ బెంజోయేట్‌ను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు, బత్తాయి పంటలో పోషక లోపాలు సవరించడానికి అగ్రోమిన్ మాక్స్ ను పిచికారీ చేయాలని సూచించారు, మిరప తోటలో రసం పీల్చే పురుగుల నివారణకు అసిటమిప్రిడ్ 0.3 గ్రా / లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కు నాయక్, లోకేష్ రెడ్డి, శివ రెడ్డి, తుల్జ, బిక్షం రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో పలకలు నోట్ బుక్స్ పంపిణీ

కోదాడ - నవంబర్ 13 (సత్యనిష్ట) కోదాడ నియోజక వర్గం పరిధిలోని బృందావన పురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో లైఫ్ కా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించు కొని, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, వి వి బాల సుబ్రమణ్యం నేతృత్వంలో విద్యార్థులకు విద్య అవసరము లకు అను గుణంగా పలకలు, నోట్ బుక్స్ తెలుగు, ఇంగ్లీషు, కాపీ రైట్స్ బుక్స్ మరియు స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానో ఉపాధ్యాయు రాలు ఎం పద్మావతి మాట్లాడుతూ లైఫ్ కా చారిటబుల్ ట్రస్ట్ వారు గతంలో మొక్కలు పంపిణీ చేయడం సమాజానికి వాతావరణానికి ప్రయోజన కరంగా ఉండే విధంగానూ మరియు నేడు నోట్ బుక్స్ పలకలు స్టేషనరీస్ ఐటమ్స్ పంపిణీ చేయడం అభినంద నీయమని వారి దాతృత్వాన్ని కొనియాడారు. చారిటబుల్ ట్రస్ట్ పంపిణీ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అనుగుణంగా ఉపయోగ కరంగా ఉండే విధంగా ఆలోచన చేసి పంపిణీ చేయడం అభినంద నీయ మన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయు రాలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, దాతలు, కే కిషోర్, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయ సేకరణకు ప్రత్యేక సౌకర్యాలు

- **1100కు ఫోన్, 95523 00009 వాట్సాప్ వినియోగించుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**



రంపచోడవరం, నవంబర్ 14, సత్యనిష్ఠ: ఫిర్యాదుల పరిష్కారంపై పౌరుల అభిప్రాయాల కోసం క్యూఆర్ కోడ్, వాట్సాప్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చామని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు, పీజీఆర్ఎస్ కౌంటర్ లేని సమయంలో 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు, 95523 00009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, స్వర్ణ గ్రామ, వార్డు సచి వాలయాల్లో కూడా నమోదు చేసుకోవచ్చని చెప్పారు, ఈ సౌకర్యాలపై ప్రచారం చేయాలని మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ, వార్డు సచివా లయ సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు, అభిప్రా యం తెలియజేయడం పూర్తిగా స్వచ్ఛందమని స్పష్టం చేశారు.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి : బెల్లంకొండ సత్యనారాయణ



కోదాడ, నవంబర్ 13, సత్యనిష్ఠ: నల్లగొండలో ఈ నెల 15న జరిగే అఖిల భారత రైతు సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రచారం సందర్భంగా పంచాయతీ సిబ్బంది సమస్యలు తెలిపారని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు, సిబ్బందిని పర్మినెంట్ చేసి పీఆర్సీలోకి తెచ్చి కనీస వేతనం 30 వేలకు పెంచి, డీఏ వర్తింపచేసి, జీవో 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు నేరుగా ఖాతాల్లో వేసి, అక్రమ తొలగింపులు చేస్తున్న సర్పంచులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సంపత్, పిచ్చయ్య, తిరపయ్య, నాగభూషణం, వెంకన్న, గురవయ్య పాల్గొన్నారు.

దిన దిన అభివృద్ధి చెందుతున్న నాగదేవత ఆలయం

కాగిత రామచంద్రపురం



కోదాడ, నవంబర్ 13, సత్యనిష్ఠ: కాగిత రామచంద్రపురం ఊరి బయట గల నాగదేవత ఆలయంలో నాగుల చవితికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగదేవతను ఆరాధించారు, ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అమోఘంగా ఉందని, భక్తులకు అసౌకర్యం కలగకుండా మర్రిపల్లి కోటయ్య, సైదులు (బిక్షం) ఆధ్వర్యంలో రహదారి, పరిశుభ్రత పాటించారని, తెల్లవారుజామున 4 గంటల నుంచి భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయిందని తెలిపారు.